RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 151 శనివారం, మార్చి 29 2025, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

## భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం

**థాయిలాండ్,చైనాలోనూ ప్రకంపనలు**
**తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం**
**300కు పైగా గాయపడ్డారని సమాచారం**
**కొనసాగుతున్న సహాయక చర్యలు**





**బ్యాంకాక్,మార్చి28** :మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన


## వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్



**న్యూఢిల్లీ,మార్చి28** : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్ లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారు లాండ్ ఆతిధ్యం ఇస్తున్న ఆరవ బిఐఎం ఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు.

# ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో

## మరో మృతదేహం గుర్తింపు




**నాగర్ కర్నూల్,మార్చి28** : ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో

# భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా

## మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట



**న్యూఢిల్లీ,మార్చి28** : భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. అయితే ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు న్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు.

**అర్హులందరికీ కార్డులు..సన్నబియ్యం**
**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి**



**నల్లగొండ,మార్చి28** : అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

## సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మార్చి28** : కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యాని ంచింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్ర వారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరి యు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వా మ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమ ర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావ ంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓ కా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతం త్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహే తుకం గానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచి వేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీ సుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవి ంచాలని జస్టిస్ ఓకా పున రుద్ఘాటించారు.

# ఇక టూవీలర్‌దారులకు రెండు హెల్మెట్లు

## బండి కొనేప్పుడే అంటగట్టే ఆలోచన




**న్యూఢిల్లీ,మార్చి28** : దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కర్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్‌ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెంట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందిజ కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీరల్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్‌ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెంట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

# బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు..

## సజ్జనార్‌కు కీలక బాధ్యతలు




**హైదరాబాద్, మార్చి28** : బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

# అభివృద్ధి తెలంగాణ కాస్త..

## ఆత్మహత్యల తెలంగాణగా మారింది

**15 నెలల్లోనే రాష్ట్రం దివాలా : కేటీఆర్**



**వరంగల్,మార్చి28:** నాటి బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమ ర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభా గ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురక లంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తు లతో సెటిలె మ్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్రా సజీవ సమా ధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కదు తున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరా బాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.



**మరోమారు రాహుల్ అమెరికా పర్యటన**
**వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు**

**న్యూఢిల్లీ,మార్చి28** :కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరో మారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలు స్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడిం చినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తు న్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరా జ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

## నాగూర్ కాలనీలో ఘనంగా ఇఫ్తార్ విందు





**మనప్రజాప్రతినిధి//తిరుపతి రూరల్:**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి ఇఫ్తార్ ముస్లీం హిందూ భాయ్ భాయ్ అనే నినాదంతో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలోని నాగూర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్ చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది పాల్గొన్నారు. గ్రామస్థులంతా ఈద్ ముభారక్ చెప్పుకున్నారు.ఈ సందర్భంగా ఐరాల లోకేష్ రెడ్డి మాట్లాడుతూ మన మంతా కులాలు, మతాలు విడిచి అన్నదమ్ముల్లా వుండాలన్నారు. అలాగే పల్లెను అభివృద్ధి చేసుకోవడానికి ఒక తాటి పైన నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్ రెడ్డితో పాటు విక్రమ్ రెడ్డి, శివబాలాజీ, పాటూరు మంగయ్య, నవీన్ కుమార్, గ్రామంలోని ముఖ్య నాయకులు ప్రొద్దుటూరు బాబాయ్య, సుబ్బయ్య, రహీం, రఫీ, అమీర్, ఖాదర్ గ్రామస్థులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఒక వరం

**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని కార్పొరేషన్ పరిధి లోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవా లనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కోరారు.మహిళలకు కుట్టు మిషన్లు. కిరాణం షాపు. బ్యాంగిల్ స్టోర్ బ్యూటీ పార్లర్ తో పాటు ఇతర అవకాశాలు ఉన్నాయాని పురుషులకు కూడా ఫోటో స్టూడియో, డిజిల్ ఆటో, ఎలక్ట్రానిక్ ఆటో, లైట్ సెట్టింగ్ సౌండ్ ఆపరేటర్ నుంచి ఇంకా ఇతర చాలా పథకాలు ఉన్నాయాని మీరు ఏదైతే వృత్తిని ఎంచుకుంటారో ఆ వ్యాపారాన్ని చేయాలని ఆ వ్యాపారాన్ని పట్టుకొని మీ కుటుంబ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆశిస్తూ ఈ అవకాశాన్ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు,

## మద్దూర్ తైబజారు, పశువుల సంతకు వేలం పాట

**మద్దూర్ అంగడి సంత వేలం రూ.16,28,432,పశువుల సంత వేలం రూ.20,31,265**





**మన ప్రజా ప్రతినిధి//మద్దూరు మార్చి 28:**నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో పురపాలక సంఘం కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు రైతు వేదికలో జరిగిన తైబజార్ మరియు పశువుల సంత వేలంపాట నిర్వహించారు. కూరగాయల మార్కెట్ వేలం పాటలో 22 మంది మరియు పశువుల సంతకు 20 మంది దరఖాస్తుదారులు చేసుకోగ.రైతు వేదికలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించారు.ఈ వేలం పాటలో కూరగాయల మార్కెటును జీడి.వెంకట్రాములు,రూ.16,28,432 లకు, మరియు పశువుల సంత,బండి నాగేందర్ గౌడ్,రూ.20,31,265లకు గాను వేలంపాటను దక్కించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా అధికారులు రాములు నాయక్, మున్సిపాలిటీ సిబ్బంది వెంకటేష్, ఆంజనేయులు, వెంకటేష్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష ఆరుగురికి జరిమానా




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం సూర్యాపేట మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని అరెస్టు చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి వెంకటరమణ ముందు శుక్రవారం హాజరు పరచగా అందులో ఒకరికి జైలు శిక్ష, మరో ఆరుగురికి 8000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం... ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం ఆధ్వర్యంలో మార్చి 27 సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పట్టుపడ్డారు. వారిని శుక్రవారం సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి వెంకటరమణ న్యాయమూర్తి గారి ఎదుట హాజరు పరిచారు. వీరిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు మిగిలిన వారికి వెయ్యి రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర్యపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం మాట్లాడుతూ... వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

# ఉగాది మహోత్సవములు





**శ్రీశైలం మార్చి 28 (మన ప్రజా ప్రతినిధి ):**ఉగాది మహోత్సవముల సందర్భముగా రెండవరోజైన నేడు (28.03.2025) శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక్యపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత ఉదయం గం.8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వర పూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్ఠానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి.అదేవిధంగా అమ్మవారియాగశాలలో చండీహోమం జరిపించబడింది. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది.కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్ఠానములు జరిపించబడుతాయి.

**కైలాసవాహనసేవ**

ఈ ఉత్సవాలలో భాగంగానే ఈ సాయంకాలం స్వామి అమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది.ఈ సేవలో శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను కైలాసవాహనసేవపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలు జరిపించబడుతాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడుతుంది .కైలాసవాహనంపై అధిరోహించిన స్వామిఅమ్మవార్లను దర్శించడం వలన కోరిన కోరికలు నెరవేరుతా యని, సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

**మహాదుర్గ అలంకారం**

ఉత్సవాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తికి మహాదుర్గ అలంకారం గ్రామోత్సవం జరుగనున్నాయి. అష్టభుజాలు గల ఈ దేవి శంఖం, చక్రం, గద, పద్మం, త్రిశూలం, ఖడ్గం మొదలైన వాటిని ధరించి దర్శనం ఇవ్వనున్నారు. అదే విధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం,జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

## పలు ప్రభుత్వ భవనలను మంజూరు చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**మన ప్రజా ప్రతినిధి//మద్దూరు మార్చి 28 :**ఉమ్మడి మద్దూరు మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైద్రాబాద్ నందు ముఖ్య మంత్రి నివాసంలో కలిశారు. పలు అభివృద్ధి పనులపై చర్చించిన అనంతరం రెనివట్ల గ్రామ శివారులో 196 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమిలో అగ్రికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.అదే విధంగా కొత్తపల్లి మండల నిడ్జింత గ్రామంలో 178 సర్వే నెంబర్లు 4ఎకరాల భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వ హాస్పిటల్, బిసి బాలుర వసతి గృహం మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అదేవిధంగా వివిధ భవనాలు కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నీ కోరినట్టు నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పి ఎస్ ఎస్ చైర్మన్ నరసింహులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిర్గంత తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచి రమేష్ రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 గంటల సమయంలో తప్పిపోయిన మహిళను.... కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన తిరుపతి జిల్లా ఎస్పీ......







**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఒక స్త్రీ కనబడలేదని కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన మన ఎమ్మెల్యే అన్నగారు ఎస్పీ మాట్లాడి వారి కుటుంబానికి భరోసా ఇచ్చి తొందర్ల అమ్మాయిని కనిపెట్టే విధంగా ఆ కుటుంబ సభ్యులుకు అప్ప చెప్పాలని ఎస్పి వినిపించుకోవడంతో ఎస్పీ కష్టపడి వారి సిఐ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ అధికారులందరూ కూడా కష్టపడి తప్పిపోయిన ఒక మహిళను కనిపెట్టి 24 గంటల్లో వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పడం జరిగింది దీంతో కుటుంబ సభ్యులందరూ సంతోష పడుతూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ పోలీస్ శాఖ అధికారులకు ఎస్పీ కి కృతజ్ఞతలు తెలుపుతూ మా పట్ల చేసిన మేలుకు ఎప్పుడు ఎల్లప్పుడూ రాజకీయ నాయకులు పట్ల అధికారుల పట్ల మా కుటుంబ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఎప్పుడు మరవలేని విషయం అంటూ ఆదిమూలం అన్న గారంటే ప్రజల పక్షాన సేవలు అందించగల నాయకుడు ప్రజల అభిమాని మా అందరివాడు ఎప్పుడూ ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటామని ప్రత్యేకంగా కుటుంబ సభ్యులు తెలియపరిచారు ఆదిమూలం ఎమ్మెల్యే ఒక బ్రాండ్ అని ప్రజల పక్షన ప్రజల అభిమానిని వారితో పాటు సత్యవేడు నియోజకవర్గం ప్రజలందరూ కూడా ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు.. తెలుపుకున్నారు.

## చెక్ డాం నిర్మాణంలో టి ఏ సత్తన్న కృషి అభినందనియం

**శాలువతో సన్మానించిన పెద్దమందడి, దొడగుంటపల్లి రైతులు**



**వనపర్తి జిల్లా మన ప్రజా ప్రతినిధి:**హరిజన, గిజన రైతుల బీడు భూములకు సాగునీరు.నేరెళ్ల వంపులో ధాన్యపు రాసులు.రూ: 4.59 లక్షల ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో చెక్ డ్యామ్ నిర్మాణం. పంటలు చేతికి రావడంతో టి ఎ సత్తన్న ను ఘనంగా సన్మానించిన రైతులు.గతంలో వాటర్ షెడ్ లో పనిచేసిన అపార అనుభవం ఆయనది. సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న హరిజన గిరిజన రైతుల పంట పొలాలకు ఎలాగైనా సాగునీరు ఇవ్వాలని సంకల్పించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో టి ఎ గా పనిచేస్తున్న సత్యన్న దొడగుంటపల్లి చెరువు నుండి అలుగు పారి పెద్దమందడి చెరువులోకి వస్తున్న సాగునీటికి నేరెళ్ల వంపు సమీపంలో చిన్న చెక్ డ్యామ్ ను నిర్మించడం వల్ల దాదాపు 70 మందికి రైతులకు చెందిన చెందిన పెద్దమందడి, దొడగుంటపల్లి గ్రామాలకు చెందిన రైతుల కు, 30 ఎకరాల బీడు భూములకు సాగునీరు వసతి ఏర్పడింది. వంపు సమీపంలో బోర్ల కింద సాగు చేస్తున్న మరో 30 ఎకరాలు పరోక్షంగా సాగుకు నోచుకున్నాయి. గతంలో ఇక్కడి రైతులు ఇసుక సంచుల తో నీటిని నిలిపే ప్రయత్నం చేసినప్పటికీ రైతుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఎన్ ఆర్ ఈ జీ ఎస్లో పెద్దమందడి టిఏ కం ఈ సి (టెక్నికల్ కం అసిస్టెంట్. ఇంజనీరింగ్ కన్సల్టెంట్) గా పనిచేస్తున్న కె.సత్తన్న దృష్టికి రైతులు తీసుకెళ్లగా, తక్షణమే స్పందించిన ఆయన అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి 4 లక్షల 59 వేల రూపాయల నిధులతో నేరెళ్ల వంపులో చెక్ డ్యామ్ ను నిర్మించారు. గత ఏడాది నిర్మించిన ఈ చెక్ డాం వల్ల దాదాపు 30 ఎకరాల్లో రైతులు వరి పంటలు సాగు చేశారు. అలాగే నేరెళ్ల పంపు సమీపంలోని వ్యవసాయ బోరు బావులలో భూగర్భ జలాలు వృద్ధిచెంది మరో 30 ఎకరాలు పరోక్షంగా సాగు కు నోచుకున్నాయి.టి ఏ సత్యన్నా కృషివల్లే ఇదంతా సాధ్యమైందని భావించిన రైతులు, శుక్రవారం నేరెళ్ల వంపు దగ్గర కు సత్యన్నను తీసుకెళ్లి చెక్ డాంలో నిలిచిన సాగునీటిని చూపించారు. అలాగే ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్యన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనులను అధికారులు చేయడం వల్ల ప్రజలు రైతులు అధికారులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు అని దానికి సత్తన్న పనితీరు ఆయన సన్మానం ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అయితే ఇటీవలే సత్యన్నా పెద్దమందడి మండలం నుండి ఖిల్లా గణపురం మండలానికి టిఏ.కం ఈ సి గా బదిలీ అయ్యారు.

## లే అవుట్ రిజిస్ట్రేషన్ కు ఏ25 శాతం రాయితీ:

**మున్సిపల్ కమీషనర్ నరసింహ,మార్చి 31 చివరి గడువు హర్యాప్**



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 28:**సత్తుపల్లి,మార్చి 28,మన ప్రజాప్రతినిధి న్యూస్:– 2020 సంవత్సరంలో లే అవుట్ రెగ్యులైజేషన్ కు వెయ్యి రూపాయలు చెల్లించి ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది.25 శాతం రాయితీ తో లే అవుట్ రెగ్యులైజేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ నరసింహ శుక్రవారం మీడియాకు తెలిపారు.మార్చి 31 చివరి గడువని హర్యాప్ ప్రజలారా అని కమీషనర్ అన్నారు.మొత్తంగా నాడు పురపాలక సంఘం పరిధిలో 2240 మంది దరఖాస్తు చేసుకున్నారని నరసింహ తెలిపారు.కేవలం 150 మంది మాత్రమే ఎల్.ఆర్.ఎస్.శుక్రవారానికి చేసుకున్నారని నరసింహ తెలిపారు.150 మంది ద్వారా శుక్రవారం నాటికి కోటి ఇరవై లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానా కు జమ అయిందని తెలిపారు.

# ట్రాఫిక్ నియంత్రణ భద్రత సామాగ్రి, బ్రీత్ అనలైజర్ పరికరాలు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యపేట జిల్లా:**సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం పోలీసు సిబ్బందికి అందించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ నిబంధనలు అతిక్రమించే వాహన దారులపై కేసులు తప్పవు. మద్యం మత్తులో వాహనాలు తోలాడం అత్యంత ప్రమాదకరం.రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే జరిమానా. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది పని చేయాలి.కె నరసింహ ఐపిఎస్,. ఎస్పి సూర్యాపేట జిల్లా.పోలీసు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు సమయంలో పోలీసు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రతా సామాగ్రి ఇండికేట్ రేడియం బెల్ట్, ట్రాఫిక్ లాఠీ (బ్యాటెన్), రేడియం స్టిక్కరింగ్ రోల్స్, డ్రంకన్ డ్రైవ్ తనిఖీ చేసే బ్రీత్ అనలైజర్ పరికరం మొదలగు సామాగ్రిని శుక్రవారం రోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి నరసింహ ఐపిఎస్ సిబ్బందికి అందించారు. వాహనాల తనిఖీ, ఎన్ఫోర్స్మెంట్ విధుల నిర్వహణ సమయంలో పోలీసు సిబ్బంది స్వీయ రక్షణ కలిగి ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉంటే అధికారుల కు తెలపాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని పరీక్షించి కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు భద్రత నియమ నిభంధనలు ఉల్లంఘించే వానదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు.రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవు అని హెచ్చరించారు. పోలీసు జరిమానాలు విధించేది ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం కాదని కేవలం నిబంధనలు అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసమే అని ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ సేఫ్టీ సామాగ్రి అందించిన కార్యక్రమంలో ఎ ఆర్ డిఎస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ ఐ నారాయణ రాజు, నరసింహ, ఎస్సై లు ట్రాఫిక్ ఎస్సై సాయి రామ్, బాలునాయక్, మహేశ్వర్,ఐటి కోర్ ఆర్ ఎస్సై రాజశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది, చివ్వెంల, సూర్యాపేట టౌన్ సిబ్బంది ఉన్నారు.హెూంగార్డ్ సిబ్బందికి ఆర్థిక చేయూత జిల్లా హెూంగార్డ్ ఆర్గనైజేషన్ నందు పనిచేస్తూ అనారోగ్య కారణంగా వైద్య ఖర్చులు పెట్టుకున్న హెూంగార్డ్ సిబ్బంది కుటుంబాలకు సిబ్బంది సంక్షేమంలో భాగంగా మెడికల్ రియంబర్స్మెంట్ ఇచ్చి ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది. భాగంగా ఈమ శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఇద్దరు హెూంగార్డ్ సిబ్బందికి మెడికల్ రీయంబర్స్మెంట్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి నరసింహ చారి ఆర్ఐ నారాయణరాజు, నరసింహ ఆర్ఎస్ఐలు అశోక్ రాజశేఖర్ సాయిరాం పాల్గొన్నారు

# కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి**
**ధనుంజయ నాయుడు డిమాండ్**



**హైదరాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** కేంద్రంలో బీసీలకు ప్రత్యేక పత్రిక శాఖ ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం గురించి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో. కేంద్రంలో ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని పలు సందర్భాల్లో డిమాండ్ చేసినా ఫలితం లేదని ఇప్పటికైనా కేంద్రం ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని ప్రస్తుతం కేంద్రంలో 58 మంత్రిత్వ శాఖలతో పాటు కేంద్ర ప్రభుత్వాధినం లో 93 విభాగాలు ఉన్నాయని కానీ నేటికీ కేంద్రస్థాయిలో ఓబీసీల సంక్షేమ అభివృద్ధి చూసుకోవడానికి ప్రత్యేక విభాగం లేదని ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళలు వంటి అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని క్రీడలు సాంస్కృత కార్యకలాపాలు మరియు ఇతరత్ర ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని ఇటీవల మత్స్యకార మరియు సహకార శాఖలు సృష్టించారని కానీ జనాభాలో 56% ఉన్న బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు కేంద్ర స్థాయిలో ఉపాధి మరియు విద్య స్థానిక సంస్థల ఎన్నికల్లో 27% రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయని మరియు జాతీయ బీసీ కమిషన్ జాతీయ బిసి కార్పొరేషన్లు ఉన్నాయని ఇటీవల బీసీ పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పడిందని బీసీ రిజర్వేషన్లు మరియు ఇతర సమస్యలపై అనేక చట్టపరమైన వివాదాలు ఉన్నందున బీసీల రిజర్వేషన్లకు సంబంధించి అనేక సమస్య తరచుగా తలెత్తుతున్నాయని పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ల సబ్సిడీ రుణ పథకాలు మరియు అనేక రాష్ట్రాల లో అనేక పథకాలు బీసీలకు అభివృద్ధి కొరకు ఉద్దేశించి వివిధ పథకాలు మరియు కార్యక్రమాలు అమలు చేయాలి కాబట్టి వారికి సరైన పర్యవేక్షణ అవసరమని,కాబట్టి కేంద్ర స్థాయిలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని బీసీలకు సంబంధించిన అనేక సమస్యలు....వారి రిజర్వేషన్లు వెలుగులోకి వస్తున్నాయని ఆయన అన్నారు ఈ పరిస్థితులలో కొన్ని దశాబ్దాలుగా ఆలస్యమైనప్పటికీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతమైన అభివృద్ధి కోసం బీసీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# బాలికలకు ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అవసరం

## : కరాటే శిక్షణ అధికారి భాస్కరాచారి






**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 28:**బాలికలకు ఆత్మ రక్షణ కొరకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని కరాటే శిక్షణ అధికారి భాస్కరా చారి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మండలం తుంబూరు హైస్కూల్లో కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే శిక్షణ ఇస్తున్న భాస్కరాచారి మాట్లాడుతూ ఆత్మస్థైర్యం సమకూరేందుకు ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థినులు కరాటే శిక్షణకు అర్హులు అని తెలిపారు. నియోజకవర్గంలోని 42 పాఠశాలల్లో 2016 మంది బాలికలకు ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారన్నారు .మూడు నెలల పాటు వారంలో రెండు రోజులు శిక్షకులు కరాటే విద్యను నేర్పుతున్నారని మొత్తం పదిహేను వేల రూపాయల గౌరవ వేతనం అందిస్తుంది అని అన్నారు. శిక్షణార్థులు రోజువారి సాధన ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయన్నది ప్రభుత్వ లక్ష్యం అని వివరించారు. ఏమేమి నేర్పిస్తున్నారు? ఆత్మ రక్షణలో భాగంగా పంచులు ,డిఫెన్స్ ,అఫెన్స్,కటాస్ ,ఫైటింగ్ వంటి అంశాల్లో శిక్షణ పొందుతున్నారు అన్నారు. నైపుణ్యం ఉపయోగాలు బాలికలకు మంచి వ్యాయామంగా మారి ఈ విద్యతో శరీరంలోని అన్ని అవయవాల్లో కదలిక వస్తుందని తెలిపారు. రక్తప్రసరణ మంచిగా జరిగి అనారోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయని వివరించారు. చదువులు ఆటల్లో చురుగ్గా వ్యవహరిస్తారన్నారు .భవిష్యత్తులో ఎదురయ్యే భౌతిక మానసిక దాడులను ఎదుర్కొనేందుకు దోహదపడుతుంది ,సామాజిక సమస్యలను ఎదుర్కొనే మనో ధైర్యం వస్తుందని తెలిపారు

# ఉపాధి హామీ కూలీల పొట్ట కోడుతున్నమోడీ ప్రభుత్వం,సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలి రోజు కూలి 600 ఇవ్వాలి

## : బి కే ఎం యు వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 28:**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ విమర్శించారు.సత్తుపల్లి మండలం రామానగరంలో ఉపాధి కూలీల మహాసభలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ కూలీలకు బడ్జెట్లో నిధులు కోత పెట్టి వారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని కోట్లాదిమంది కూలీలకు అతికొద్ది కేటాయింపులు చేసి రెండు పూటలా ఫోటోలు తీసే విధంగా వేసవి అలవెన్సు రద్దుచేసి కూలీల జీవితాలతో మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిలేని కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ పథకానికి సంబంధం లేకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పనులు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని టెంటు మంచినీళ్లు వేసవిఅలవెన్స్ ఇవ్వాలని ఉపాధి కూలీలకు రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోరుతూ బికే ఎం యు ఆధ్వర్యంలో 15 రోజులపాటు గ్రామ గ్రామాన ఉపాధి కూలీల సమస్యలపై ఆందోళన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు కేసు పోగు ముత్యాలు వేముల నాగేష్ నల్లపాటి కృష్ణ పిల్లి కుమారి ఒంటెద్దు సుజాత తోట నాగేశ్వరావు పాల గారి చంద్రకళ వాడపల్లి రాధా వాసు వెంకటేశ్వరరావు పిల్లి రాహేలు నాగ నాగరత్నం జీవమ్మ 200 మంది పైగా కూలీలు పాల్గొన్నారు

# రెవిన్యూ శాఖ సంయుక్త కార్యదర్శి కి పలు సమస్యలపై ఎమ్మెల్యే వినతి



**సత్తుపల్లి,,మార్చి 28, మన ప్రజాప్రతినిధి న్యూస్:-**హైదరాబాద్ లోని – రెవిన్యూ శాఖ ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ఎల్ . ఎల్.వి.సుబ్బమ్మని ఖమ్మంజిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ శుక్రవారం కలిశారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు పలు సమస్యలు గురించి సుబ్బమ్మతో చర్చించారు.

# అఫ్రియా ప్రతిభ అమోఘం శతక పద్యాలతో మనో వికాసం సాధ్యమవుతుంది

**వేమన శతక ద్వాదశ పృచ్ఛక అవధాన కార్యక్రమంలో డి.ఈ.ఒ.సోమశేఖర శర్మ**



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 28:**విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి గురువులు,తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే అఫ్రియా వంటి మేధావులను సమాజానికి అందించ వచ్చని ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అన్నారు.విశ్వావసు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి పాఠశాల విద్యార్థిని మహమ్మద్ అఫ్రియా బాల అవధానిగా వేమన శతకంపై పన్నెండు మంది పృచ్ఛకులతో ద్వాదశ పృచ్ఛక అవధానం జరిగింది. స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గార్లపాటి,బొల్లేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవధాన కార్యక్రమంలో డిఈఓ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కళాశాల విద్యార్థులు ఎనిమిది మంది పృచ్ఛకులు శతకంపై వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించారు .అతిథులు సైతం వివిధ అంశాలలో ప్రశ్నించారు.డిఈఓ శర్మ వేమన శతకం లోని అనేక వందల పదాలలో ఒక పదాన్ని చెప్పగా ఆ పదం ఏపద్యంలో ఉందో చెప్పి పూర్తిగా పద్యాన్ని అప్పగించింది.శతక అవధానం అనంతరం కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ వై.మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తుపల్లి పెనుబల్లి మండల విద్యాధికారులు రాజేశ్వరరావు, సత్యనారాయణలు మాట్లాడుతూ పట్టుమని పది పద్యాలు చదవడం రాని నేటి పరిస్థితులలో వంద వేమన పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవడమే గొప్ప అయితే ఏకంగా శతకంపై అవధానం చేసి మహమ్మద్ అఫ్రియా అద్భుతాన్ని సృష్టించిందని అన్నారు.ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థుల ప్రతిభ అఫ్రియా అవధానం తరువాత ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు వంశీ,పోతురాజు తాము కూడా వేమన శతకంపై అవాధానం చేస్తున్న విషయం డిఈఓకు తెలుపగా శర్మ వారిని ప్రశ్నించి ప్రతిభకు అభినందనలు తెలిపారు. అఫ్రియా,వంశి,పోతురాజులకు ట్రస్ట్ తరపున జ్ఞాపికలతో సత్కరించారు.కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు పూర్ణచంద్రరావు మాధవి,గార్లపాటి–బొల్లేపల్లి స్మారక ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, అఫ్రియా తల్లిదండ్రులు ఉస్మాన్,రబియా,సృజన, పిజీ హెచెం.యాకూబ్,ఆషా,లయన్స్ సంస్థల నిర్వాహకులు వాసు,అయ్యదేవర శేషగిరి, మాదిరాజు మాలతి, రామిశెట్టి శ్రీనివాసరావు, దొడ్డా కృష్ణయ్య,ఉపాధ్యాయులు రమణమూర్తి, రజనీదేవి,రమాదేవి,నర్సయ్య,రమణ,కాశీం,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనం మంచే తన మంచిగా భావించే నాయకుడు మన గోపన్న



**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**కన్న తల్లికి సాటి, అన్నపూర్ణకు మేటి, ఎన్ని తరముల నాటిదో మన ఊరు, ఎన్ని వరముల తోటిదో మన ఊరు అని నమ్మిన వ్యక్తి ఈ నాయకుడు. నాయకుడంటే బాధ్యత వహించటం కాదు బాధ్యతతో సేవ చేయడం. నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు రూపం,చెన్నారం గ్రామం ముద్దు బిడ్డ మేధావి, విద్యావంతుడు, సంస్కరణ వేత్త మన గోపన్న. గ్రామానికి సేవలు చేయాలని దృఢ సంకల్పంతో రాజకీయాల్లో అడుగు పెట్టి తనదైన శైలిలో గ్రామ యువతకు , విద్యార్థులకు, క్రీడాకారులకు చేయూతనందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న యువ నాయకుడు గోపినాథ్.పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం, చెన్నారం గ్రామం గంజికుంట్ల గోపీనాథ్ వయసు 45 గ్రామంలోని పుట్టి తన గ్రామానికి ఏదైనా మంచి చేయాలి అనే ఆలోచనతో గ్రామ యువతకు అందుబాటులో ఉంటూ క్రీడాకారులకు, విద్యార్థులకు, గ్రామ యువకులకు తనదైన శైలిలో గ్రామానికి తన తోడ్పాటును అందిస్తున్న యువ నాయకుడు గోపీ విద్యార్థి దశ నుంచి మంచి ఆలోచనలతో క్రీడా స్ఫూర్తితో తనదైన శైలిలో గ్రామ యువతను మంచి క్రీడాకారులగా, విద్యావంతులుగా చేయాలని ఆలోచన ఉండేది. గత కొన్ని సంవత్సరాలుగా క్రీడాకారులకు క్రికెట్,షటిల్ ,క్యారం బోర్డు, చెస్, కబడ్డీ క్రీడాకారులకు తన సొంత ఖర్చులతో కావలసిన ఆట వస్తువులను అందించటం క్రీడా స్ఫూర్తిని క్రీడాకారుల్లో పెంచడం తోపాటు విద్యార్థులు మంచిగా చదువుకోవాలని పుస్తకాలు కొన్ని ఇతర వస్తువులను అందించటం విద్యార్థులు ఈ సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలంటే చదువు క్రీడాల ద్వారానే అది సాధ్యమని మొదటి నుంచే విద్యార్థులను క్రీడాకారులను ప్రోత్సాహం అందించేవాడు. గోపినాథ్ మాటల్లో చెన్నారం గ్రామం.సాధారణంగా అందరూ అంటుంటారు నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందని నేను అంటాను మన ఊరు మంచిదైతే ప్రపంచమే అందంగా ఆహ్లాదకరంగా ఉంటుందనిమా ఊరిలో నీళ్ళు ఏరూలై పారుతునే ఉంటుంది , మేము ఎప్పుడు నీటి సమస్యను చూడలేదు. మా చుట్టూ వున్న నేల ,పొలాలు సస్యశామలమై పచ్చదనంతో హరిత వర్ణములో ఎప్పుడూ కంటికి ,మనస్సుకు ఇంపుగా సొంపుగా ఉంటూనే వున్నాయి.ఏడాది పొడుగునా పంటలు పండే సారవంతమైన భూములు ఉన్న ప్రాంతం మా ఊరులో కరువు కాటకాలు గాని, ప్రకృతి కన్నెర్ర చేయటం గాని చేయలేదు, మేము ఎరగము. అభ్యుదయ రైతులు, ప్రకృతి వ్యవసాయకులు, పశుపోషకులు కొదవలేదు మా ఊర్లో మా ఊరు ప్రవాసుల గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రపంచంలో ఎక్కడ స్థిరపడినా మూలాల్ని మరచిపోని మహనీయులు మా గ్రామస్తులు. వారి వదాన్యత కి గుర్తులు మా ఊరు బడిలో , గుడిలో , ఆఖరికి స్మశానంతో పాటు గ్రామంలో అడుగడుగునా కనిపిస్తాయి అని నమ్మి నాయకుడు గోపీనాథ్. ఈసారి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి గ్రామాన్ని ముందుకు నడిపించాలని దృఢ సంకల్పంతో అడుగులు వేస్తున్న ఈ యువ నాయకుడు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో పాటు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుల్ని కలసిన కోలా ఆనంద్

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్**





**మన ప్రజాప్రతినిధి న్యూస్ :**ఇటీవల నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికగాబడిన శ్రీ సోము వీర్రాజుతో పాటు ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ ను ఢిల్లీలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ తరుపున ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా శ్రీ సోము వీర్రాజు ఎన్నిక కావడంతో డిల్లీలోని సంఘం మరియు బీజేపీ, ఎన్డీయే రాజకీయ పక్షాల పెద్దలను గత రోజులుగా మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతున్నది. అందులో భాగంగానే ఈ రోజు సోము వీర్రాజు పాటు కోలా ఆనంద్ కూడా డాక్టర్ కె. లక్ష్మణ్ ని కలవడం జరిగినది.

## బీసీ స్టడీ సర్కిల్లో మోటివేషన్ క్లాస్ బోధించిన సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ అల్లం రమేష్



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,28 ,మార్చి:**సిరిసిల్ల పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రానికి సిరిసిల్ల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అల్లం రమేష్ విచ్చేసి ఆర్ఆర్ బి, బ్యాంకింగ్, యస్ యస్ సి కోచింగ్ విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ చెప్పడం జరిగింది. తను చదువుకున్న స్థితి గతులు,ఇప్పుడు వస్తున్న పేపర్ మోడల్ గూర్చి, ఆర్థమాటిక్ అప్లికేషన్ మెథడ్ గూర్చి, కరెంట్ అఫ్ఫైర్స్ గూర్చి పూర్తిగా విశ్లేషణముగా చెప్పడం జరిగింది, ఇట్టి ఈ కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, కోర్స్ కోఆర్డినేటర్ హరీష్, ఫాకల్టీ నాగరాజు సార్,సిబ్బంది సురేష్, దివ్య, ప్రసాద్,మురళి, వనిత పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద విపత్తుల సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణలో భాగంగా శుక్రవారం హసన్‌పర్తిలోని టీటీడీసీ ట్రైనింగ్ సెంటర్లో వాలంటిర్లందరికి అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవించినపుడు, చేతులకు, శరీరానికి గాయాలు అయినప్పుడు ఏ విధంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలో వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా అగ్నిమాపక అధికారి ఫైర్ రింగ్ లోని వివిధ భాగాలను ప్రదర్శించి వాటిపై వాలంటీర్లకు అవగాహన కల్పించి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఆర్పి పద్ధతిని గురించి ప్రాక్టికల్ గా వాలంటీర్లతే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గోవింద రాజన్, అగ్నిమాపక శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

**బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు**
**ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు**
**జూన్ చివరి నాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తి కావాలి**
**మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచి వాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసన సభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పని చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ది దారులకు ఇప్పటి వరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ది దారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలో గానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పని చేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెల రోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరి నాటికి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటు లోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడిక తీత పనులను ఎట్టి పరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో శాసన సభ్యులు కడియం శ్రీహరి నాయని రాజేందర్,యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీ నాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**మనప్రజాప్రతినిధి//తోగుట రిపోర్టర్:**స్వరాలి తోగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వెంకటేశ్వర దేవాలయం మెయిన్ రోడ్డు నుండి పోచమ్మ దేవాలయం దాకా 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు అలాగే ఇందారమ్మ కమిటీ సభ్యులు కంకణాల బాలకృష్ణ గారి తండ్రి నవనీతం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాల సంఘ నాయకులు కమిటీ హాల్ నిర్మించాలి అని వినతి పత్రం శ్రీనివాస్ రెడ్డి గారికి ఇచ్చారు తాను సానుకూలంగా స్పందించి తొందరలోనే చేపిస్తానని హామీ ఇచ్చారు లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పట్నం ఎల్లయ్య 2 లక్షల అందజేయడం జరిగింది కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ, సీనియర్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డనేటర్ విజయ్ రెడ్డి ( అమర్ ), ఇందిరామ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వడ్డే కిష్టయ్య, మహమ్మద్ షఫీ, నాయకులు చెలివేరీ రాంరెడ్డి, కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటేషం, స్వామి, డైరెక్టర్ కృష్ణ,ముదిరాజు మాత్స సొసైటీ చేర్మెన్ నరేష్, మాల సంఘము పెద్దమనిషి రాములు, కాలేపు యాదగిరి, నాయకులు ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, సాజిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



తూడి మేఘరెడ్డి ఎమ్మెల్యే వనపర్తి



**వనపర్తి జిల్లా28 మన ప్రజా ప్రతినిధి:**పెద్దమందడి మండలం, వెలటూరు గ్రామంలో, శుక్రవారం రోజు రంజాన్ పర్వ మాసాన్ని పురస్కరించుకొని, వెలటూర్ గ్రామ ముస్లిం సోదరులకు మండల టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. మండల టిడిపి సీనియర్ నాయకులు ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తోఫా పంపిణీ చేయడం పట్ల, గ్రామ ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ తోఫాను ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు, మత సామరక్షానికి ప్రతీక అని అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమించ చేశారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటే అని, మనుషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లింల అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో,ప్రత్యేక ప్రార్థనలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని, అల్లా కృప వల్ల తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంజాన్ మాసంలో తోటి ఇస్లాం మిత్రులకు దానధర్మాలు చేయడం ఆనవాయితని, తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, డిఎస్.మహేష్, గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, కె.జగదీశ్వర్ రెడ్డి, డి.రమేష్, డీలర్ విజయకుమార్, ఉప్పరి రామచంద్రయ్య, కుర్వ బాలుచంద్రయ్య, పట్నం సత్యన్న , గుండెల ఆంజనేయులు, పి. మల్లికార్జున్, జిఎల్. మహేశ్వర్ రెడ్డి, కావలి రాజు, దిండు వివేక్ సాగర్, డీలర్ శ్రీను, దిండు వివేక్ సాగర్, గ్రామ వడ్డెర సంఘము అధ్యక్షుడు వడ్డె శేఖర్, చంద్ర శేఖర్ రెడ్డి, కుమ్మరి కొండన్న, ముద్దాంగ్లా మన్యం, ముస్లిం సోదరులు హఫీస్ సాబు, రుక్మద్దిన్, లాలు, బంగిస, షాపుద్దీన్, ఎండీ.నజ్జు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ కార్డులు




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**దివ్యాంగుల గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డులను జారీ చేస్తోందని ఈ కార్డులు ఉన్న వారికి మాత్రమే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఈ సదస్సులో డి ఆర్ డి ఓ పి డి కౌశల్య దేవి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే సదరం సర్టిఫికెట్ తీసుకున్న వారికి యూడీఐడీ కార్డులను ఆటోమేటిక్ గా జనరేట్ చేసి వారి ఇంటికి పంపిస్తారని వారు పేర్కొన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ చేసుకోవాల్సిన వారు మాత్రం కార్డు కోసం అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ యూడీఐడీ కార్డ్ వల్ల దివ్యాంగులకు మరింత ప్రయోజనం కలుగుతుందని ,ఆన్లైన్లో అప్లికేషన్ యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు www.swavlambancard.gov.in వెబ్సైట్లో నేరుగా గానీ, మీ – సేవ ద్వారా గానీ అప్లై చేసుకోవాలని సూచించారు. గతంలో మాదిరి గానే జిల్లా హాస్పిటల్లో నిర్వహించే మెడికల్ క్యాంపు నకు వారికి నిర్ధారించిన తేదిలో తప్పకుండ హాజరు కావాలని, అక్కడ వారికి స్లాట్ కేటాయించి మెడికల్ క్యాంప్ ఎప్పుడు ఉంటుందనేది ఫోన్ ద్వారా తెలియ జేస్తారని పేర్కొన్నారు. వారు చెప్పిన రోజున క్యాంపు నకు హాజరైతే సంబంధిత డాక్టర్లు వారికి వైద్యపరీక్షలు నిర్వహించి వైకల్యం శాతాన్ని నిర్ధారిస్తారన్నారు.క్యాంపునకు హాజరు అయ్యేవారు వారికి సంబందిచిన మెడికల్ రిపోర్ట్ లు తీసుకొని రావలెనని సూచించారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారని, దాని ప్రకారం యూడీఐడీ కార్డును పోస్టులో ఇంటికే పంపుతారన్నారు. ఈ విధానం వల్ల సదరం సర్టిఫికెట్ల మాదిరిగా రోజుల తరబడి హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ,వెబ్సైట్లో వివరాలు నమోదు చేయగానే ఒక ఎన్రోల్మెంట్ నంబర్ కేటాయిస్తారని అప్లికేషన్ స్టేటస్ ను ఈ ఎన్ రోల్ మెంట్ నంబర్ మరియు పుట్టిన తేదీ ద్వారా తెలుసు కోవచ్చు అన్నారు. ఇంకా కార్డు రాని వారు తమ కార్డు జనరేట్ అయ్యిందా ? లేదా అనేది యూడీఐడీ పోర్టల్లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ ద్వారా తెలుసు కోవచ్చు అన్నారు. ఒకవేళ కార్డు పోయినట్టయితే యూడీఐడీ పోర్టల్లో పీడబ్ల్యూడీ లాగిన్లోకి వెళ్లి 'కార్డ్ లాస్ట్' ఆప్షన్ ఎంచుకోవాలని, అందులో వివరాలు నమోదు చేస్తే కొత్త కార్డు ఇంటికి వస్తుందని గతంలో సదరంలో తిరస్కరించిన వారు కూడా యూడీఐడీలో కొత్తగా అప్లై చేసుకోవచ్చున్నారు.21 రకాల వైకల్యాలకు..వికలాంగుల హక్కుల చట్టం (ది రైట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీ యాక్ట్) 2016 ప్రకారం కేంద్ర ప్రభుత్వం 21 రకాల వైక్యాలను గుర్తించిందని అన్నారు.ఇప్పటి వరకు సదరంలో బ్లైండ్నెస్లో విజన్, లెప్రసీ క్యూర్డ్, హియరింగ్ ఇంపేయిర్మెంట్, లోకోమోటర్ డిజేబిలిటీ, మెంటల్ రిటార్డేషన్, మెంటల్ ఇల్ నెస్కు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు.యూడీఐడీలో ఈ ఏడింటితో పాటు మరో 14 రకాలను సైతం చేర్చారు.ఆటిజమ్ స్పెక్ట్రమ్, సెరబ్రల్ పాల్సీ, క్రానిక్ న్యూరోలాజికల్ కండీషన్స్,డ్వార్ఫిజమ్ (మరుగుజ్జు), హీమోఫీలియా, మల్టీపుల్ స్క్లెరోసిస్, మస్క్యులర్ డిస్ట్రోఫీ, పార్కిన్సన్, సికిల్సెల్, స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబిలిటీ, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిజేబిలిటీ, థలసేమియా, ఆసిడ్ అటాక్ విక్టిమ్స్, మల్టీపుల్ డిజేబిలిటీస్ను సైతం యూడీఐడీలో చేర్చారుకేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యూడీఐడీ కార్డుల కోసం దివ్యాంగులు మీ–సేవలో అప్లై చేసుకోవాలి లేదా తమ దగ్గర ఉన్న ఫోన్ లేదా కంప్యూటర్‌లలో నైన www.swavlamban-card.gov.in లాగిన్‌లో కెళ్ళి తమ పేర్పు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ పొందిన వారికి యూడీఐడీ కార్డు డైరెక్ట్ గా వారు నమోదు చేసుకున్న ఇంటి అడ్రస్ కు పోస్ట్ ద్వారా వస్తుందన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, గతంలో సదరంలో రిజెక్ట్ అయిన వారితో పాటు సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ కోసం ఎదురుచూస్తున్న వారు మాత్రమే యూడీఐడీ కోసం అప్లై చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి డి. ఎం. హెచ్.వో సాంబ శివరావు ప్రిన్సిపాల్ నర్సంపేట మెడికల్ కాలేజ్ మరియు సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్ జిల్లా వికలాంగుల కమిటి సభ్యులు తదితరులు హాజరు కావడం జరిగింది.